News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS

చంద్ర కాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :298 | ఖమ్మం | గురువారం, డిసెంబర్ 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఈ నెల 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- డిసెంబరు 17న ఏపీలో కాన్వొకేషన్‌లో పాల్గొని... సాయంత్రం హైదరాబాద్‌కు రానున్న ముర్ము
- 21న వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం సందర్శన
- మహిళా కాలేజీ శతాబ్ది వేడుకలను ప్రారంభించనున్న ద్రౌపది ముర్ము



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17న తెలంగాణకు రానున్నారు. శీతాకాల విడిది కోసం ఆమె హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో 21న కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆమె సందర్శించనున్నారు. ఆమె ఈ మహిళా కాలేజీ శతాబ్ది వేడుకలను ప్రారంభిస్తారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ఐదు రోజుల పాటు ఉండనున్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన పర్యటన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.
రాష్ట్రపతి ముర్ము 17వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంటారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌లో జరిగే మొదటి కాన్వొకేషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

వివరాలు 2లో..



# స్పీకర్ X కేటీఆర్

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్లాసులకు బీఆర్ఎస్ డుమ్మా

సభాపతిపై నమ్మకం లేదని కేటీఆర్ కామెంట్

కౌంటర్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

తనకు అంతా సమానమేనంటూ క్లారిటీ

బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ హాజరు

ఉత్తమ పార్లమెంటేరియన్ లాగా శాసనసభ వక్త అవార్డు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని స్పీకర్

వివరాలు 2లో..

### ఉత్తమ శాసన సభ వక్త అవార్డు ఇస్తం: స్పీకర్

చట్టాలను రూపొందించే హక్కు శాసన సభ్యులకు ఉంటుందని, గతంలో శాసన సభ సమావేశాలు ఉంటే సినిమా రిలీజ్ వాయిదా వేసుకునే వారని స్పీకర్ గడ్డం ప్రసాద్ గుర్తు చేశారు. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తులు సభలో బాగా మాట్లాడి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ మాదిరిగా ఉత్తమ శాసన సభ వక్త అవార్డు పరిశీలన చేస్తామని స్పీకర్ చెప్పారు.

## వరంగల్‌పై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్..




వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది సర్కార్. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. వరంగల్ నగర అభివృద్ధిపై

వివరాలు 2లో..

## ఈ నెల 16న సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన

- గతంలో ప్రతి సోమవారం పోలవరం సందర్శించిన చంద్రబాబు
- ఇప్పుడు కూడా అదే ఆనవాయతీ
- కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంపై ఇంజినీర్లతో మాట్లాడనున్న సీఎం



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోమారు పోలవరం పర్యటనకు వెళుతున్నారు. డిసెంబరు 16న ఆయన పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. గతంలో తాము 2014-19 మధ్య ప్రభుత్వంలో ఉన్నప్పుడు చంద్రబాబు

వివరాలు 2లో..

## వచ్చే 5 ఏళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




హవాయి చెప్పల్ సే హవాయి సఫర్ అనే నినాదంతో భారత విమానయాన మంత్రిత్వ శాఖ పనిచేస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వచ్చే 5 ఏళ్లలో దేశవ్యాప్తంగా 50 కొత్త విమానాశ్రయాలు నిర్మించడమే మా లక్ష్యమని స్పష్టం చేశారు. బుధవారం (డిసెంబర్ 11) శంషాబాద్ లో ఆయన మాట్లాడుతూ.. - ఎయిర్ పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్

వివరాలు 2లో..

## హెల్మెట్ ధరించక మూడు నెలల్లో 667 మరణాలా?

- చలానాలు వేసి చేతులు దులిపేసుకుంటే కుదరదు
- హైదరాబాద్‌లో పోలీసులంటే ఉన్న భయం ఇక్కడేది?
- ట్రాఫిక్ పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టిన హైకోర్టు
- ట్రాఫిక్ ఐజీ హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశం




వివరాలు 2లో..

## సీసీటీవీ ఫుటేజి మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్

- మోహన్ బాబు కుటుంబ వివాదంలో కీలకంగా మారిన సీసీటీవీ ఫుటేజి
- సీసీటీవీ ఫుటేజి మాయం కావడంపై పోలీసుల విచారణ
- ఘర్షణలో కీలకంగా ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో పోలీసులు



వివరాలు 2లో..

## సీఎం రేవంత్ మార్చాల్సింది విగ్రహాలు కాదు ప్రజల బతుకులు



సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. మార్చాల్సింది విగ్రహాలు కాదు..ప్రజ ల బతుకలని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఏనాడు తెలంగాణ అని అనలేదు.. ఉద్య మంలో పాల్గొనలేదన్నారు. రాజీనామా చేయలేదన్నారు. రేవంత్ తెలంగాణ ద్రోహి అని మండిపడ్డారు. తెలంగాణ వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు హరీశ్ . గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను రేవంత్ రెడ్డి ఇప్పుడు తొలగిస్తారా..? అని ప్రశ్నించారు. 2015 జూన్ 2న సంగారెడ్డి కలెక్టరేట్ లో మొదటి సారి

వివరాలు 2లో..

## అక్రమమని తెలిసీ అనుమతులా?

- నిర్మాణాలను కూల్చివేసినందుకు నష్టపరిహారాన్ని అధికారుల నుంచే రాబట్టాలి
- వారి ఆస్తులను జప్తు చేస్తే తాతలు కనిపించాలి
- హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

అక్రమమని తెలిసీ అనుమతులిచ్చి.. ఆ తర్వాత అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తే అధికారులే నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని హైకోర్టు హెచ్చరించింది. అలాంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రస్తుతం ఆదేశాలు జారీ చేశామని, ఇకపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో వాటికి అనుమతులిచ్చిన అధికారుల ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. రంగారెడ్డి జిల్లా



వివరాలు 2లో..

## అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

### రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం

వివరాలు 2లో..



## ప్రైవేట్ స్కూళ్లలో స్పోర్ట్స్ గ్రౌండ్ మస్ట్



### కేసీఆర్ హయాంలో క్రీడలు పూర్తిగా నిర్వీర్యం

### తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి

ప్రైవేట్ స్కూళ్లలో స్పోర్ట్స్ గ్రౌండ్ కచ్చితంగా ఉండాలని, ఒకవేళ సొంతంగా లేకపోతే అద్దె మైదానం ఉండాలని నిబంధన పెడుతున్నామని తెలంగాణ ఒలింపిక్

వివరాలు 2లో..

# స్పీకర్ X కేటీఆర్

స్పీకర్ తీరును నిరసిస్తూ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరుగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల శిక్షణ తరగతులను బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ప్రతిపక్ష సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా స్పీకర్ వ్యవహరించారని పేర్కొన్నారు. సెషన్ తొలిరోజే తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా పోలీసులతో అరెస్టు చేయించారని ఆరోపించారు. తమ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోకుండా నాన్చివేత ధోరణిని అవలంబిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను స్పీకర్‌ను అని, ఏ పార్టీకి సంబంధించిన వాడిని కాదని అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినా.. ఇంకా అధికారంలోనే ఉన్నామనే భావనలోనే కేటీఆర్ ఉన్నారని విమర్శించారు.

తాను స్పీకర్ కావడానికి బీఆర్ఎస్ కూడా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. సీనియర్ సభ్యుడిగా ఉన్న కేటీఆర్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని చెప్పారు. అధికార పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చినా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సద్వినియోగం చేసుకోవడం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం కోల్పోతోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇవాళ్టి శిక్షణా తరగతులకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సందేహాలను లేవనెత్తారు.

**సభలో 57 మంది కొత్త ఎమ్మెల్యేలు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

'ఈ సారి శాసన సభలో 57 మంది మొదటి సారి ఎన్నికైన ఎమ్మెల్యేలున్నారు. శాసన సభ అందరికీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌దో వేరే ఇంకా ఎవరిదో కాదు. ఈ ట్రైనింగ్ సెషన్‌కు అందరినీ పిలిచాం. పాత రోజుల్లో సిద్ధాంత పరంగా భేదాభిప్రాయాలు ఉన్నా.. సభలో ఎవరి పాత్ర వారు పోషించారు. ఎమ్మెల్యేలు అందరూ శాసన సభకు హాజరయ్యే సంప్రదాయం కొనసాగించాలి. ఎమ్మెల్యేగా గెలిచి సభకు రాకుండా దూరంగా ఉండకండి.'

**ప్రజలకు దూరమైతుండ్రు: మండలి చైర్మన్ గుత్తా**

గాలివాటం రాజకీయాలు ప్రారంభమైనప్పటి నుంచి కొత్తవాళ్లు మళ్లీ గెలవడం లేదని, మొదటి సారి ఎన్నికై రాజకీయాల్లో సక్సెస్ అయ్యే వాళ్లు 25 శాతమేనని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

కోటరీ వల్ల ప్రజలు స్వయంగా కలుసుకోలేక పోతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు ఫోన్ దగ్గర పెట్టుకోవాలని, ఎవరైనా కాల్ చేస్తే డైరెక్టుగా మాట్లాడాలని సూచించారు. తాను ఓ సారి ఓడిపోవడానికి కారణం సెక్యూరిటీ సమస్యేనని చెప్పారు. ప్రజలు ఎమ్మెల్యేలకు దూరం కావడానికి కారణం పీఏలు, పీఆర్వోలేనని అన్నారు.

# హెల్మెట్ ధరించక మూడు నెలల్లో 667 మరణాలా?

హెల్మెట్ ధరించక మూడు నెలల్లో 667 మరణాలు సంభవించడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా తప్పుపట్టింది. చట్టనిబంధనలను సక్రమంగా అమలు చేస్తే ఈ పరిస్థితులు రావని వ్యాఖ్యానించింది. 667 మంది అంటే తక్కువ సంఖ్య కాదని, ఈ మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. ఇకపై ఎక్కువ మందిని మృత్యువాత పడనీయబోమని వ్యాఖ్యానించింది. చట్ట నిబంధనలపై అవగాహనను, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవనే భయాన్ని ప్రజల్లో కల్పించాలని పేర్కొంది. చలానాలు వేసి చేతులు దులుపుకొంటే సరిపోదని.. కట్టని వారికి విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసే విషయాన్ని పరిశీలించాలని సూచించింది. అధిక మొత్తంలో జరిమానాలు విధించడం సమస్యకు పరిష్కారం కాదంది. ద్విచక్రవాహనాలు నడిపే సామాన్యులు రూ.వేయి చొప్పున జరిమానాలు చెల్లించలేరని అభిప్రాయపడింది. రాష్ట్రంలో 8,770 మంది ట్రాఫిక్ పోలీసులకు గాను 1,994 మంది మాత్రమే ఉన్నారని, ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

**పోలీసు తనిఖీలేవి?**

హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేవారు విజయవాడ నగరంలో అతి స్వల్పంగా కనిపిస్తున్నారని, అలాంటి వారికి పోలీసులు చలానాలు విధిస్తున్న ఘటనలు తమకు ఒక్కటి కూడా కనిపించలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కార్లు నడిపేవారు ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్లేటప్పుడు.. తెలంగాణ సరిహద్దు రాగానే సీటు బెల్ట్ పెట్టుకుంటున్నారని గుర్తుచేసింది. అక్కడి పోలీసులంటే భయం వల్ల ఈ పనిచేస్తున్నారని, ఏపీ పోలీసుల విషయంలో ఆ భయం లేదని వ్యాఖ్యానించింది. ఏపీలో కార్ల అద్దాలకు నల్లరంగు ఫిల్మ్ వేసినవే ఎక్కువ కనిపిస్తున్నాయని పేర్కొంది. రవాణాశాఖ కమిషనర్‌ను వ్యాజ్యంలో ప్రతివాదిగా చేర్చింది. విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ.. ఆ రోజు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. హెల్మెట్ ధరించని వారికి ఎన్ని చలానాలు వేశారు? చలానా కట్టకపోతే ఏం చేస్తున్నారు? అవగాహన సదస్సులు ఎన్ని నిర్వహించారు, తదితర వివరాలను కోర్టు ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మోటారు వాహన చట్ట నిబంధనలను అమలు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగి, భారీ సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయంటూ న్యాయవాది తాండవ యోగేష్ వేసిన ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రశ్నించింది.

**అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం: ఎస్‌జీపీ**

ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఈ ఏడాది జూన్ 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు హెల్మెట్ ధరించకపోవడంతో రాష్ట్రంలో 667 మంది ద్విచక్రవాహనదారులు చనిపోయారన్నారు. 5.62 లక్షల చలానాలు విధించామని చెప్పారు. కృష్ణా జిల్లాలో 20,824 చలానాలు విధించి, రూ.4.63 లక్షల జరిమానా వసూలు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం బాధ్యత పోలీసులదే అనడం సరికాదని, ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సింది పోలీసులేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# అక్రమమని తెలిసీ అనుమతులా?

- మొదటి పేజి తరువాయి

శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని మంగర్షి కుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించాలంటూ ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ సచిన్ జైశ్వాల్, మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈ నెల 4న గోడకు నోటీసులు అతికించారని, ఏడు రోజుల్లో ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించాలని అందులో పేర్కొన్నారన్నారు. అనుమతులు తీసుకుని నిర్మించుకున్న రేకుల ఇళ్లను కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. తమ నిర్మాణాల విషయంలో జోక్యం చేసుకోకుండా ఆదేశాలివ్వాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. అధికారులు ఇచ్చిన అనుమతులతో కట్టుకున్న ఇళ్లను కూల్చివేస్తామంటే ఎలాగని ప్రశ్నించారు. బఫర్ జోన్/ఎఫ్‌టీఎల్ పరిధి ఎంతవరకో స్పష్టత ఉంటుందని.. ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ అధికారులు జీవో 168 ప్రకారం అనుమతులను ఎందుకివ్వరని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి.. చెరువుల పరిరక్షణ చేపట్టాలని సుప్రీంకోర్టు సహా ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిన మాట వాస్తవమేనన్నారు. అలాగని నిబంధనలను ఉల్లంఘించరాదన్నారు. అక్రమ నిర్మాణాలని తేలినప్పుడు తగిన నోటీసులు జారీ చేసి.. వివరణ తీసుకుని చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇరిగేషన్ అధికారులు జారీ చేసిన నోటీసులపై పిటిషనర్లు 15 రోజుల్లో అన్ని ఆధారాలు, పత్రాలతో సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈలోగా నోటీసులపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని అధికారులను ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేసినందుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు. అది ప్రజాధనం. అధికారులు చేసిన తప్పులకు ప్రభుత్వం ఎందుకు చెల్లించాలి? దాన్ని అధికారుల నుంచే రాబట్టాలి. వారి ఆస్తులను జప్తు చేస్తే తాతలు కనిపిస్తారు. చెరువులు, కుంటలు వంటి జల వనరుల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరు చేస్తారు? నిర్మాణాలకు అనుమతులిచ్చి.. తీరా అవి పూర్తయ్యాక బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయంటూ కూల్చివేస్తామంటే ఎలా?

# ఈ నెల 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- మొదటి పేజి తరువాయి

సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు వస్తారు. ఈ నెల 20న సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌ను సందర్శిస్తారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహిస్తారు. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

21వ తేదీన ఉదయం 11 గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి చేరుకుని శతాబ్ది వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# ఈ నెల 16న సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన

- మొదటి పేజి తరువాయి

ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి, పనులను సమీక్షించేవారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జూన్ 17న పోలవరం వెళ్లారు.

ఇక, తన తాజా పర్యటన సందర్భంగా... చంద్రబాబు పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకోనున్నారు. జనవరి 2 నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మించనుండగా, దానిపై ఇంజినీర్లతో మాట్లాడనున్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# వరంగల్‌పై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

అధికారులతో సమీక్షించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇటీవల సీఎం రేవంత్ వరంగల్ జిల్లా పర్యటనలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొన్ని హామీలు ఇచ్చారన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి. వరంగల్ నగర అభివృద్ధిపై సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,అధికారులతో సమీక్ష నిర్వహించారు మంత్రి. ఈ సమావేశంలో వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై అధికారులతో ప్రధానంగా చర్చించారు మంత్రులు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలన్నారు. ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు మంత్రి. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్ధీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తిచేయాలని అధికారులకు సూచించారు మంత్రి.

# ప్రైవేట్ స్కూళ్లలో స్పోర్ట్స్ గ్రౌండ్ మస్ట్

- మొదటి పేజి తరువాయి

అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ హయాంలో క్రీడలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. 'సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడా ప్రేమికుడు, క్రీడాకారుడు. క్రీడలకు కనీవినీ ఎరుగని స్థాయిలో నిధులు కేటాయించారు.ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్, బ్యాడ్మింటన్ అంతర్జాతీయ క్రీడలు, హాకీ.. ఇలా అనేక స్పోర్ట్స్‌నిర్వహిస్తున్నం. గ్రామీణ స్థాయి నుంచి ప్లేయర్లను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నం. ఒలింపిక్స్ లో ఉన్న 38 రకాల క్రీడల్లో శిక్షణ ఇస్తున్నం. హైదరాబాద్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నం. ఇందుకోసం ఆస్ట్రేలియా క్వీన్స్ ల్యాండ్ వెళ్లి అధ్యయనం కూడా చేసి వచ్చాం. కేంద్రంలో మన్సుఖ్ మండవియా, పీటీ ఉషను కలిసి నేషనల్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించాలని కోరాం. పాఠశాలల్లో స్పోర్ట్స్ ఫ్యాకల్టీ ఉండేలా చూస్తాం. పీఈటీ ఖాళీలు భర్తీ చేస్తం' అని తెలిపారు.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు.

ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు.

బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

# సీసీటీవీ ఫుటేజి మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్

మంచు మనోజ్ పై దాడి కేసులో మోహన్ బాబు మేనేజర్( ప్రధాన అనుచరుడు) కిరణ్ కుమార్ ను పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తనపై దాడి చేసి సీసీ టీవీ ఫుటేజ్, హార్డ్ డిస్క్ లు ఎత్తుకెళ్లారని కిరణ్,విజయ్ అనే ఇద్దరి వ్యక్తులపై డిసెంబర్ 9న మనోజ్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.. కిరణ్ ను ఇవాళ అరెస్ట్ చేయగా.. మనోజ్ పై దాడి జరిగినప్పటి నుంచి విజయ్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు.

**మళ్లీ అన్నదమ్ముల వార్నింగ్**

మరో వైపు తమ కుటుంబ సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని చెప్పిన మంచు బ్రదర్స్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఫాంహౌస్ దగ్గర మరోసారి ఉద్రిక్తత వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నారు. ఫాంహౌస్ నుంచి ప్రైవేట్ వ్యక్తులు బయటకు వెళ్లిపోవాలని మనోజ్ వార్నింగ్ ఇచ్చారు. వెంటనే విష్ణు జోక్యం చేసుకుని ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులు ఎవరూ లేరని బదులిచ్చారు. మనోజ్ కు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులు కూడా బయటకు వెళ్లాలని విష్ణు వారికి వార్నింగ్ ఇచ్చారు. పోలీసులు ప్రైవేట్ వ్యక్తులనంతా ఫాంహౌస్ నుంచి బయటకు పంపారు. దీంతో మళ్లీ ఏం జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.రాచకొండ సీపీ ముందు విచారణకు హాజరైన మనోజ్.. సమస్యను సామరస్యంగా పరిష్కించేందుకు తాను సిద్ధమని చెప్పారు. పోలీసులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇంతటితో ఈ వివాదాన్ని వదిలేయాలని చెప్పారు. వినయ్ అనే వ్యక్తి వల్లే తమ కుటుంబ సభ్యుల మధ్య గొడవలు వచ్చాయని చెప్పారు.

# వచ్చే 5 ఏళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు

- మొదటి పేజి తరువాయి

సెంటర్ ప్రారంభించడం భవిష్యత్తుకు ఒక మైలు రాయి అని అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా పురోగతి, అభివృద్ధి చెందుతోందని.. దేశంలోని ప్రతీ ఎయిర్ పోర్ట్ ని అధునాతనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ప్రపంచం మొత్తం ఇండియన్ ఎయిర్ పోర్ట్ వైపు చూసేలా చేస్తామని చెప్పారు. ఏటేటా విమానాల్లో ప్రయాణిచించే వాళ్ళు పెరుగుతూనే ఉన్నారన్నారు. ప్రయాణికులు మన దేవుళ్లని.. వాళ్ళ టైం వేస్ట్ చేయకూడదని ఎయిర్ పోర్టు సిబ్బందికి సూచించారు. చెక్ ఇన్, చెక్ అవుట్ వంటివి తక్కువటైంలోనే చేసేందుకు

కృషి చేస్తున్నామని తెలిపారు. వరంగల్, భోగపురం ఎయిర్ పోర్ట్ లను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని భోగపురం విమానాశ్రయం 2026 జూన్ వరకు పూర్తి అవుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్క భారతీయుడు సులభంగా ప్రయాణం చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# సీఎం రేవంత్ మార్చాల్సింది విగ్రహాలు కాదు ప్రజల బతుకులు

- మొదటి పేజి తరువాయి

అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టామన్నారు హరీశ్ రావు. 2023 జూన్ 22 న నాడు సెక్రటేరియట్ దగ్గర కేసీఆర్ తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. తెలంగాణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహాన్ని ఎవరైనా మార్చారా అని ప్రశ్నించారు.కేసీఆర్ 2001లో పార్టీ పెట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు హరీశ్ రావు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని విమర్శించారు. 2004 నుంచి 2009 వరకు తమతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. జూన్ 2 లేదన్నారు హరీశ్ రావు.

# జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

- గోడ పత్రిక ట్రోఫీ ఆవిష్కరించిన కంచర్ల
- 16 నుంచి 22 వరకు నిర్వహణ




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఏపి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్, ఉపాకార్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి 22 వరకు జీవీఎంసీకి చెందిన ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో విశాఖ మీడియా క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను , ట్రోఫీలను కంచర్ల ఎంవీపీలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు మీడియా మిత్రులు పోటీలు నిర్వహించుకోవడం వల్ల వారిలో క్రీడా స్ఫూర్తి పెరగడంతో పాటు శారీరక దేహదారుఢ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ టోర్నమెంటులో విజేతలు ఎవరైనా అందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. టోర్నీకి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కళాకారులు, జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లలాంటివారన్నారు. వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు. సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు , జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ టోర్నమెంట్ పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. అలాగే పాల్గొంటున్న జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తరహా టోర్నమెంట్ వల్ల అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని , ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు గురుప్రసాద్, మదన్ ,ఈశ్వరరావులతో పాటు కళాకారులు గెంబలి జగదీష్, నెహ్రూ తదితరులంతా పాల్గొన్నారు.

# ఒడిశా మహిళకు అరుదైన వైద్యం

- కేజీహెచ్ వైద్యుల ఘనత
- వైద్యబృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్11 :** ఒడిషా సరిహద్దు ప్రాంతమైన లబ్బూరు ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల మహిళకు కేజీహెచ్ గైనిక్ వైద్యులు అరుదైన వైద్యసేవలందించి ప్రాణాలు కాపాడారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా సరిహద్దు లబ్బూరు ప్రాంతానికి చెందిన సంధ్య(19) మహిళ పొట్టలో గడ్డ ఉన్న కారణంగా గత నెల 20న గైనిక్ ఓ.పి. కు వచ్చారు. ఆమెకు స్కాన్ చేయించగా పొట్టలో కణితి ఉందని నిర్ధారించారు. ఆమెకు గైనిక్ విభాగం ఆమెకు శస్త్రచికిత్స చేశారు. పెద్ద అండాశయ కణం ఆపరేషన్ చేసిన రెండు రోజుల తర్వాత ఆమెకు జ్వరం వచ్చి బీపీ పడిపోయింది, వెంటనే ఆమెను ఐసీయూకి తరలించారు. అక్కడ ఆమెను డాక్టర్ల బృందం పరీక్షించి వెంటిలేటర్ తో ఇంట్యుబేట్ చేశారు. ఐసీయూలో నాలుగు రోజులు అవసరమైన వైద్య సేవలు అందించి పరిస్థితి మెరుగ్గా ఉన్న తర్వాత, ఆమెను గైనిక్ వార్డుకు తరలించి, తాజాగా సోమవారం డిశ్చార్జ్ చేశారు. ఈక్లిష్టమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఐసియూ బృందాన్ని ఆసుపత్రి సూపరిండింటెంట్ డాక్టర్ శివనాంద అభినందించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స లో ప్రొఫెసర్ డాక్టర్.ఐ.వాణి, డాక్టర్.సుధాపద్మశ్రీ, డాక్టర్ కవిత, డాక్టర్.దేవి, డాక్టర్.కళ్యాణి, ప్రొఫెసర్ ఆఫ్ అనస్థీషియా డాక్టర్ వి. రవి ఉన్నారు.

# సేవల విషయంలో నిర్లక్ష్యం వద్దు

- అత్యవసర రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- రాత్రి తనిఖీల్లో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానందం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** వైద్యసేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని వైద్యులు, ఇతర విభాగాల సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద హెచ్చరించారు. ఆసుపత్రిలోని క్యాజువాల్టీ, అత్యవసర విభాగం, గైనిక్ ఇతర విభాగాల్లో సిఎంవోలతో కలసి రోగులకు అందుతున్న సేవలపై రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలు, అత్యవసర రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులకు మెరుగైన సేవలందించేందుకు రాత్రి సమయాల్లో ఆర్ఎంవోలు సైతం అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పుడు రోజువారీ విధులు చేపడతారన్నారు. వీరికి నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది అంతా నిత్యం అప్రమత్తంగా ఉంటూ రోగులకు వైద్యసేవలు, భద్రత విషయంలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రోగులకు వైద్యసేవల విషయంలో ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఏమాత్రం లోపాలు, ఇతర సమస్యలున్నా వాటిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పారిశుధ్యం, సెక్యూరిటీ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యంగా లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర రోగుల విషయంలో క్యాజువాల్టీ మెడికల్ ఆఫీసర్లు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. అలాగే నర్సింగ్ అధికారులు కూడా రాత్రి సమయాల్లో సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఇకపై తరుచు రాత్రి సమయాల్లో తనిఖీలు చేపడతామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి



**సి కె న్యూస్ ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు అంబేద్కర్ అభయాసం 12 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని అట్టి వాగ్దానాన్ని అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ అన్నారు

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డి హెచ్ పి ఎస్ దళిత కుల పోరాట సమితి ధర్మసాగర్ మండల కార్యదర్శి మునిగాల రత్నం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మహాసభల కలపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులుఅధ్యక్షుడు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ దళితులకు 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని అట్టి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు పెద్ద మొత్తంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశంలోపల మత విద్వేషాలు, గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి దళితులకు చేసింది. ఈ సమంత మేలు జరగలేదు. పైగా దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళితులను ఆర్థిక, రాజకీయ, సామాజిక, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కులవివక్షత,కులనిర్మూలనకొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని. దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5,6,7. తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం ఏఐటిఆర్ఎం 2వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించగలరని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ సిపిఐ సీనియర్ నాయకుడు బట్టు మల్లయ్య గ్రామ కార్యదర్శి చిలుక బాబు కొట్టే ప్రభాకర్ రాజారపు దేవన్న హసన్పర్తి మండల ఉపాధ్యక్షుడుబొడిగ కమలాకర్ జేమ్స్ సారయ్య సంజీవ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ ఎత్తున మహా ప్రసాదం తయారీ

- కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రసాదం తయారీని పర్యవేక్షిస్తున్న కార్యనిర్వహణాధికారిణి కె.శోభారాణి ఏ ఈ ఓ రాంబాబు రమణ
- రేపు పెద్దసంఖ్యలో భక్తులు వస్తారని అంచనా



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబరు 11 :** కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గ శిర మాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం పెద్దసంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తారన్న అంచనాతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి మహా ప్రసాదం భక్తులకు ప్రీతికరం.అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులు గుడి వెలుపలకు వచ్చే ముందు వారి దృష్టి ప్రసాదాల కౌంటర్లపై పడుతుంది. అందులోనూ ఇక్కడి లడ్డూ, పులిహోర, చక్ర పొంగలిని భక్తులు చాలా ఇష్టపడతారు. రాకపోకలు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం, ఉచిత అన్న సమారాధన, ముఖ్యుల సందర్శన, మహిళలు, పిల్లల భద్రత ప్రధాన ఘట్టాలుగా తీసుకుని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. సువాసనలు వెదజల్లే అమ్మవారి ప్రసాదమైన లడ్డూ, పులిహోర, చక్రపొంగలి రుచులు చూడాల్సిందే అన్నది భక్తుల ఆలోచన, ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉభయగోదావరి జిల్లాల నుంచి కనకమహాలక్ష్మి దర్శనం కోసం వేల సంఖ్యలో వస్తుంటారు. భక్తులకు అమ్మవారి ప్రసాదం అందలేదన్న నిరాశ ఉండకూడదనే ఉద్దేశంతో ఆలయ ఈవో కె.శో భారాణి వేల సంఖ్యలో లడ్డూ, పులిహోర, చక్రపొంగలి ప్యాకెట్లు తయారు చేయించేం దుకు చర్యలు తీసుకున్నారు. మంగళవారం ప్రసాద తయారీ చేస్తున్న వంట శాలలో స్వయంగా వాటి నాణ్యతను ఆమె పరిశీలించారు. ప్రసాదాల ప్యాకింగ్, తయారీ చేసిన లడ్డులను, పులిహోర ప్యాకింగ్ ముందు ఉంచే పద్ధతులను పరిశీలించి పలు సూచ నలు చేశారు. గురువారం 40 వేల వరకు లడ్డు ప్యాకెట్లు, 35 నుంచి 38 వేల పులిహో ర పొట్లాలు, 35 వేల చక్రపొంగలి ప్యాకెట్లను భక్తులకు విక్రయించడానికి సిద్ధం చే యిస్తున్నారు. భక్తులు సులభంగా వాటిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నా రు. బుధవారం ఉద్యోగులు, అధికారులకు పనివిభజన బాధ్యతలు అప్పగించనున్నారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు విల్లూరి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** ప్రసాద్ గార్డెన్స్ వద్ద రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 35 వ వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండిగ్ కమీటీ మెంబెర్ విల్లూరి భాస్కరరావు ముఖ్య అతిధిగా సదస్సు కు హాజరైన జాయింట్ కలెక్టర్, జోనల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొనడం జరిగినది విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, కార్పొరెటర్ విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ప్రభత్వ సర్వీస్లు అందిచాలని అన్నారు కార్యక్రమం లో 35 వార్డ్ లో గల ప్రసాద్ గార్డెన్స్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల ధ్రువీకరణ, ఆదాయం, నేటివిటీ సర్టిఫికెట్లు, భూ సంబంధిత అంశాలు పై సదస్సులో వివరించారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజల రెవెన్యూ సమస్యలను వివరంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో భూమి సమస్యలు, పథకాల అమలు మరియు గ్రామ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. ప్రజల అవసరాలను శ్రద్ధగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం కల్పించడానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్, జోనల్ కమిషనర్ నాయుడు, డిప్యూటీ తసీల్దార్ జిలానీ, రెవెన్యూ సిబ్బంది, స్థానిక కార్పొరేటర్ భాస్కర్ రావు, బొత్స రామిరెడ్డి లంక త్రినాద్ పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ కనబర్చి గుర్తింపు తెచ్చుకోవాలి.

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- ప్రగతి మైదానం లో సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే.

**సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,** విద్యార్థులు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల పై ద్రుష్టి సారించి సమాజం లో తగిన గుర్తింపు తెచ్చుకోవాలి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానం లో సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలను బుధవారం కూనంనేని ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఎంచుకున్న క్రీడలో నైపుణ్యాన్ని సంపాదించు కొని విజయాలు సాధించాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగావకాశాల్లో క్రీడాకారుల కు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడా, సంస్కృతి రంగాలవైపు ప్రోత్సహించి, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి సమాజానికి పరిచయం చేయాలన్నారు. సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలో స్తానం సంపాదించుకొని జిల్లాకు పేరుతేవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఎంఇఓ దయాళ్, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, సిపిఐ వార్డు కౌన్సిలర్లు బోయిన విజయ్ కుమార్, పి సత్య నారాయణాచారి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు, చౌదరి శ్రీనివాస్



**డిసెంబర్ 11 ( సీ కే న్యూస్)**మెదక్ జిల్లా చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవల గుర్రాల యాదయ్య అనే వ్యక్తి మరణించిన విషయం తెలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ వారి కుటుంబానికి 50 కేజీ బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బెదరమైన స్వామి ఉపాధ్యక్షులు దొరగళ్ళ పోచయ్య.మరిపల్లి గణేష్.మఠం శ్రీశైలం.గుర్రాల రాములు. గుర్రాల నాగరాజ్. బేగంపేట కృష్ణ.కుమ్మరి ఆంజనేయులు.ముప్పిడి రాజు. నీల యాదయ్య. తిప్పురమైన మహేష్. నీల నరేష్.గుర్రాల గణేష్.గుర్రాల మల్లేష్ గుర్రాల స్వామి కుర్రాల సత్తయ్య గుర్రాల చంద్రం పాల్గొన్నారు

# రెండవ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**సి కె న్యూస్ డిసెంబర్ 11 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డి హెచ్ పి ఎస్ దళిత కుల పోరాట సమితి బుధవారం జాతీయ మహాసభల కలపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులుఅధ్యక్షుడు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ

, దేశంలోపల మత విద్వేషాలు, గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి దళితులకు చేసింది. ఈ సమంత మేలు జరగలేదు. పైగా దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళితులను ఆర్థిక, రాజకీయ, సామాజిక, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కులవివక్షత,కులనిర్మూలనకొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని. దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5,6,7. తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం ఏఐడిఆర్ఎం 2వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించగలరని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల్ కార్యదర్శి రాజారపురత్నం , సిపిఐ సీనియర్ నాయకుడు బట్టు మల్లయ్య ,గ్రామ కార్యదర్శి చిలుక బాబు, కొట్టే ప్రభాకర్ , రాజారపు దేవన్న హసన్పర్తి మండల ఉపాధ్యక్షుడుబొడిగ కమలాకర్, జేమ్స్, సారయ్య, సంజీవ, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో పవన ఇంధన శక్తి వెనుకబడి ఉండటానికి గల కారణాలేంటి..?

- ఇంధన అవసరాలను తీర్చడంలో సౌరశక్తి కంటే వెనుకబడి ఉన్నాం..
- ఉత్పత్తి, ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** దేశంలో ఇంధన అవసరాలు తీర్చడంలో పవన శక్తి వెనుకబడి ఉండడానికి కారణాలు ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పవన శక్తి ఉత్పత్తి ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..? అని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాధక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీ పాద్ యశో నాయక్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

పవన శక్తి సామర్థ్యం ప్రధానంగా ఎనిమిది రాష్ట్రాల్లో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. 2030 నాటికి 500 %+ಔ% నాన్-ఫాసిల్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రభుత్వం పవన మరియు సౌర శక్తితో సహా అన్ని పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తోంది అని తెలిపారు. 2022లో ఏర్పాటుచేసిన మంత్రిత్వ శాఖ టారిఫ్ నిర్ణయానికి సంబంధించిన ఫీడ్-ఇన్ టారిఫ్ మరియు ఇ-రివర్స్ వేలం పద్ధతులపై నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఇంకా..యూరోపియన్ యూనియన్ సహకారంతో మార్చి 2018లో గుజరాత్, తమిళనాడు తీరంలో ఆఫ్షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్ల కోసం ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసిందని తెలిపారు. కొత్త, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం నూతన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతోందని వివరించారు.



## నలుగురు విద్యార్థులు ఆచూకీ కనుకున్న మహారాణి పేట పోలీస్ సిబ్బంది



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక హాస్టల్ నుంచి నలుగురు విద్యార్థులు వెళ్లిపోయారని వచ్చిన ఫిర్యాదు మేరకు మహారాణి పేట పోలీసు వారు విస్తృతంగా గాలించగా ఈ రోజు విజయవాడలో ఆ నలుగురు విద్యార్థులు ఉన్నట్లు గుర్తించి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించడమైనది. మహారాణి పోలీసులు స్పందించిన తీరుకు విద్యార్థుల కుటుంబసభ్యులు తమ హర్షం వ్యక్తం చేశారు, సిపి డా. శంఖబ్రత బాగ్చీ, ఐ.పి.ఎస్, ఎం.ఆర్ పేట సీఐ భాస్కర్ రావు, ఎస్ ఐ అప్పారావు, పోలీస్ సిబ్బంది ని అభినందించారు.

## ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 11,**గీతా జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుందరీకరణ లో భాగంగా ప్రిన్సిపల్ డా.జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో భద్రాద్రి పట్టణ ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు డా.గోళ్ళ భూపతిరావు సలహాలతో కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం అని అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటి సుందర నందనవనాలుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందని పేర్కొన్నారు.

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఉన్నతంగా తీర్చేదిద్దాల్సిన బాధ్యత అధ్యాపక బృందం తీసుకోవాలని, ఐటీసీ మరియూ భద్రాచలం పట్టణ మరియూ చుట్టు ప్రక్కల ప్రాంతంలోని ప్రముఖుల దాతలందరి సహాయ సహకారాలు తీసుకొని తాము కళాశాల అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 250 మంది అయ్యప్ప స్వాములకు సుంకిశాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ లక్ష్మి. పాల్గొని అన్నదాన వితరణ నిర్వహించినారు. అన్నదాతకు గురు స్వామి మురళి ఆధ్వర్యంలో గురు స్వామి రాములు శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు సుంక్షాల.గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో అశోక్ కుమార్.



**ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 11,**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడలను చుంచుపల్లి మండల స్థాయి అధికారులు రుద్రంపూర్ సెంట్ జోసెఫ్ హైస్కూల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చుంచుపల్లి మండల తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండలం ఎంపీడీవో అశోక్ కుమార్ ,ఇన్చార్జ్ ఎంపీవో సత్యనారాయణ , సెండ్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ యొక్క క్రీడల్లో చుంచుపల్లి మండలంలో 8 గ్రామపంచాయతీ విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు. 100 మీటర్లు పురుషుల విభాగంలో 4 ఇంక్లైన్ నుంచి మొదటి బహుమతి చెన్నకేశవ, రెండవ బహుమతి పిహెచ్ ఆకాష్, మూడవ బహుమతి ఆర్ నరసింహ విజేతలుగా నిలిచారు 100 మీటర్లు ఉమెన్స్ విభాగం నుంచి పెనగడప గ్రామపంచాయతీ లో మొదటి బహుమతి, జి. వెంకటలక్ష్మి ,రెండవ బహుమతి కేశ్ లీ ధన్బాద్, మూడవ బహుమ తి మహేశ్వరి రుద్రంపూర్, విజేతలుగా నిలిచారు, అండర్ (18) 100 మీటర్స్ ఉమెన్స్ విభాగంలో మొదటి బహుమతి ఎస్ శ్రావ్య శ్రీ రెండవ బహుమతి పి సురక్షిత 3 ఇంక్లైన్ మూడో బహుమతి అశ్విని విజేతలుగా నిలిచారు అండర్ (14) 100 మీటర్స్ ఉమెన్స్ విభాగంలో మొదటి బహుమతి ఎం లక్ష్మి రెండవ బహుమతి దివ్యాంసి ధన్బాద్ మూడో బహుమతి ఎం ప్రవళిక విజేతలుగా నిలిచారు (14) 100 మీటర్స్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి కె పార్థసారథి 3 ఇంక్లైన్ రెండవ బహుమతి వరప్రసాద్ 3 ఇంక్లైన్ విజయతలుగా నిలిచారు, అండర్ (18) వంద మీటర్ల పురుషుల విభాగంలో మొదటి బహుమతి మోక్షగుయ్య రుద్రంపూర్ రెండవ బహుమతి డి హర్షిత్ రుద్రంపూర్ మూడో బహుమతి పిన్ .టోన్ ఖాన్ 4 ఇంక్లైన్ విజేతలుగా నిలిచారు, అండర్ (14) ఉమెన్స్ 200 మీటర్స్ మొదటి బహుమతి ఎం లక్ష్మి, రెండవ బహుమతి గాయత్రి ధన్బాద్, మూడో బహుమతి ఎన్ ప్రవళిక త్రీ ఇంక్లైన్, విజేతలుగా నిలిచారు, 200 మీటర్లు అండర్ (18 )ఉమెన్స్ విభాగంలో మొదటి బహుమతి ట్రైన్ రెండవ బహుమతి సురక్షిత త్రీ ఇంక్లైన్ మూడో బహుమతి అక్షిత త్రీ ఇంక్లైన్ విజేతలుగా నిలిచారు, 200 మీటర్ల అండర్ (18 )ఉమెన్ మొదటి బహుమతి సుమలత ధన్బాద్, రెండవ బహుమతి కేసుల ధన్బాద్, మూడో బహుమతి స్వప్న గౌతంపూర్, విజేతగా నిలిచారు, అండర్ (14) 200 మీటర్స్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి వరప్రసాద్ 5 ఇంక్లైన్ రెండవ బహుమతి సంతోష్ మూడవ బహుమతి పి.వంశీకృష్ణ విజేతలుగా నిలిచారు, అండర్ (18) 200 పురుషుల విభాగంలో మొదటి బహుమతి ఇంటర్ కాన్ 4 ఇంక్లైన్ రెండో బహుమతి యశ్వంత్ గౌతంపూర్ మూడవ బహుమతి శివ వరప్రసాద్ ధన్బాద్ ,విజేతలుగా నిలిచారు, 200 మీటర్ అండర్ (18) పురుషుల విభాగంలో మొదటి బహుమతి ఆకాష్ 4 ఇంక్లైన్ రెండవ బహుమతి అలరసింహ 4 ఇంక్లైన్ మూడో బహుమతి రుతిక్ రుద్రంపూర్ విజేతలుగా నిలిచారు.

## సిఐఈఆర్ పోర్టల్ మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ వినోద్...

- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస అవార్డు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,** వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీ ఐ ఈ ఆర్ పోర్టల్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేయడం లో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ కొమరం వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస అవార్డు అందజేశారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ ప్రశంసా అవార్డ్ ను అందజేశారు. కాగా జిల్లా వ్యాప్తంగా 220 మొబైల్ ఫోన్లు ఈ సందర్భంగా సంబంధిత వినియోగదారులకు అందించారు. కాగా ఏడూళ్ళ బయ్యారం పీ ఎస్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ కనబరిచిన ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమరం వినోద్ కుమార్ ను అంకిత భావంతో విధులు నిర్వహించడం పట్ల ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు ఎస్ ఐ రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని.



పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భుక్యా రాంబాబు, సర్వారం మాజీ సర్పంచ్ లు మాళోత్ శారద, మాన్ సింగ్ సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, జక్కుల రాములు, భద్రంగి,రమేష్,కోటి మరియు అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు భేష్"

- మెరుగైన వైద్య సేవలు మరియు నెలకి నూటికి పెరిగిన ప్రసవాల సంఖ్య.
- సంక్లిష్టమైన ఆపరేషన్ల కు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో గతంతో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయ స్థాయి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషిచేసిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవటం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్ , ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నాను అని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారి లో ఒక దగ్గర భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికుల కు ఇబ్బంది కరంగా మారింది. చాలా రోజుల నుంచి గుంతలు ఏర్పడి ప్రయాణికులు వాహనాలు గుంతలలో పడి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యం లో గుంతలను గమనించిన టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి గారు ఎలాగైనా గుంతలను పూడిపించాలని నిర్ణయించుకున్నారు. తమ సొంత ఖర్చుల తో సిమెంట్, గ్రావెల్, ఇసుక, తెప్పించి ఈ రోజు గుంతలను పూడ్పిపించారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి గుంతలను పూడిపించిన ఎస్సై మేడంకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## 24 గంటల్లో మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే తన ఇంటిని ముట్టడిస్తాం.

- భద్రాచలం జర్నలిస్టుల జేఏసి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 11,** తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో ప్రముఖ ఛానల్ ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని భద్రాచలం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే భద్రాచలం జర్నలిస్టుల జేఏసి అధ్వర్యంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని భద్రాచలం జర్నలిస్ట్ జేఏసి హెచ్చరించింది. పట్టణంలోని ప్రధాన రహదారి పై ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేసి నిరసన తెలిపి ఆర్డీవో దామోదర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టుల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** శ్మశాన వాటిక ఆధ్వర్యంలో అనాథ శవానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తి బీచ్ రోడ్ బస్టాండ్ దగ్గర చనిపోయాడు. అతనికి కుటుంబ సభ్యులు ఎవరూ లేరని 3 టౌన్ పోలీసులు నిర్ధారించారు. ఆ శవానికి అంత్యక్రియలు నిర్వహించాలని 3 టౌన్ ఎస్ ఐ సురేష్, మహేష్, జిన్నా, సతి రాజ్ సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన జ్ఞానా పురం శ్మశాన వాటికలో శాస్త్రోక్తంగా అంత్యక్రి యలు నిర్వహించారు.

## సిఐఈఆర్ పోర్టల్ మొబైల్ ఫోన్ల రికవరీ లో లక్ష్యం సాధించిన కానిస్టేబుల్ వినోద్.

- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస అవార్డు అందుకున్నాడు



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 11, వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీఐఈఆర్ పోర్టల్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ కొమరం వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస అవార్డు అందజేశారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ ప్రశంసా అవార్డ్ ను అందించారు. కాగా జిల్లా వ్యాప్తంగా 220 మొబైల్ ఫోన్లు ఈ సందర్భంగా సంబంధిత వినియోగదారులకు అప్పగించారు. కాగా ఏడూళ్ళ బయ్యారం పీ ఎస్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమరం వినోద్ కుమార్ ను అంకిత భావంతో విధులు నిర్వహించడం పట్ల ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు ఎస్ ఐ రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా గీతా జయంతి



పలమనేరు, డిసెంబర్ 11. సీకే న్యూస్: భగవద్గీత శ్రీకృష్ణుడు అర్జునుని నిమిత్తంగా చేసుకుని లోకానికి ఉద్బోధించిన మహా గ్రంథ కుసుమం.

700 శ్లోకాల భగవద్గీత ప్రజలకు ఒక దిక్సూచి.మానవుడు ఎలా జీవించాలి, కర్మ సిద్ధాంతము, ఇలా మొదలైన అన్ని విషయాల గురించి కూలంకషంగా వివరించి చెప్పే భగవద్గీత. భగవద్గీత శ్రీకృష్ణుడు బోధించి, ఐదువేల నూరు సంవత్సరాలు కావస్తోంది.

ఈరోజు భగవద్గీత జయంతి సందర్భంగా....పలమనేరు, జవిళి వీధిలోని, శ్రీ కోదండరామ స్వామి భజన మందిరం నందు, శ్రీకృష్ణునికి భగవద్గీతకు, హారతి ఇచ్చి భగవద్గీత వైశిష్ట్యాన్ని వివరించి చెప్పారు.

ఎల్లంపల్లి నరేంద్రబాబు ఈ కార్యక్రమాన్ని నడిపించగా....మిలటరీ సిద్దయ్య .శంభు ప్రకాష్ మరియు ఆ వీధి మహిళలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి...

- జర్నలిస్టులకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి...
- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్




పెబ్బేరు డిసెంబర్11 (సి కే న్యూస్)జర్నలిస్టుల పట్ల దారుణంగా ప్రవర్తించిన ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలని బుదవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి బాలవర్ధన్ డిమాండ్ చేశారు.సినీ హీరో నిర్మాత మోహన్ బాబు ఒక ప్రముఖ టివి ఛానల్ జర్నలిస్ట్ రంజిత్ పై అకారణంగా దాడి చేయడంపై నిరసిస్తూ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ మాట్లాడుతూ...మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడి మీకున్న అహంకారానికి మీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు.తక్షణమే మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని,జర్నలిస్టులపై దాడికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పోలీసులు సమక్షంలో దాడి జరగడం జర్నలిస్టుల భద్రతకు భరోసా లేదని మరొకసారి రుజువు అయిందని దీనిపై ప్రభుత్వ పెద్దలు స్పందించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విలేకరులు రమేష్, శ్రీనివాసులు,రవీందర్ గౌడ్, కెఎం బాష,విజయ్,పరష రాములు,బాలరాజు,మందడి చిరంజీవి,అతీఖ్ పాషా,రాజేంద్రప్రసాద్, గోపి,ఉమా శంకర్,శ్రీకాంత్,రాజేష్,అశోక్,రమేష్,మన్యం,రవి,కుమార స్వామి, తోకల మహేష్,శంకర్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

- ప్రతి గ్రామంలో పక్కా రహదారులు, డ్రైన్లు నిర్మించి తీరుతాం.
- మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రూ.1.60కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,సుజాతనగర్: తండాలు, గ్రామాల అభివృద్ధిపై ప్రేత్యేక ద్రుష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పక్క రహదారులు, డ్రైన్లు, గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు అనతికాలంలోనే పూర్తి చేసి రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని సర్వారం, నర్సింహా సాగర్, కొత్త అంజనాపురం, బేతంపూడి, సింగభూపాలెం పంచాయతీ పరిధిలో రూ. 1.60కోట్ల అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీరు వంటి కనీస మౌలిక వసతులు కల్పించేందు కు శాక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులపై సర్వ్ నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, లోపాలను గుర్తిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు ఎమ్మార్వో శిరీష, ఎంపిడివో భారతి, ఏవో నర్మదా, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నిలోఫర్, పి ఆర్ డి ఈ సత్యనారాయణ, ఏ ఈ శివలాల్, విద్యుత్ ఏ ఈ కిషన్, సిపిఐ నాయకులు పొదిల శ్రీను వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు దుర్గ, కుమారి కృష్ణ, మేకల వెంకటేష్, తేజ, ఎట్టి వెంకటేష్, మాన్యా నాయక్, భాగం కృష్ణ, హత్తిరాం, రఫి కాంగ్రెస్ సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి:అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి




- డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహణ
- పరీక్షా సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు
- 28 వేల 101 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం
- గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

సి కె న్యూస్ ప్రతినిధి:జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులకు అన్నారు.

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, గ్రూప్ -2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, ఇద్దరు రీజనల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ -1గా 40 పరీక్షా కేంద్రాలు, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజకుమార్ రీజనల్ కోఆర్డినేటర్- 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని అన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడిఓ లను జాయింట్ రూట్ అధికారులుగా, ప్రతి 3 నుంచి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దారులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామని అన్నారు.

ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణ పై పరీక్షా కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం సెషన్ లో 9-30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ లో 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష కేంద్రాన్ని వదిలి ఎవరూ వెళ్ళకూడదని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జ్యూవెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్, మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని , షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సరైన అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు.

పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు జాయింట్ రూట్ అధికారులుగా వ్యవహరించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఏసీపీ ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి బి. కళావతి బాయి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓ., తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారంలో ముగిసిన పినపాక మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు




సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 11,

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారంలో ప్రారంభమైన ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేతలను వెలికి తీయడం కోసం గ్రామీణ స్థాయి నుంచి తెలంగాణ ప్రభుత్వం పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీల్లో పినపాక మండలంలోని 23 పంచాయితీల క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని మండల స్పెషల్ ఆఫీసర్ తాతారావు ప్రారంభించారు. ఇలాంటి పోటీలలో క్రీడాకారులు పాల్గొని బాగా ఆడి జాతీయ స్థాయిలకు చేరుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ శ్రీ రామకృష్ణ, మండల విద్యాధికారి నాగయ్య, సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎంపీ ఓ వెంకట్ రెడ్డి, పిడి వీరన్న, రాములమ్మ, విజయ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలో విజేత ల వివరాలు కబడ్డీ విజేతగా బయ్యారం గ్రామపంచాయతీ జట్టు, రెండవ స్థానంలో సింగిరెడ్డిపల్లి జట్టు నిలిచింది. వాలీబాల్ విభాగంలో అమరారం పంచాయతీ జట్టు విజేతగా గెలుపొందింది. పొట్లపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా, ఖో -ఖో విభాగంలో బయ్యారం పంచాయతీ జట్టు విజయం సాధించింది

## నేడు, రేపు రెండ్రోజులు ఆటో, రిక్షా కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి

సి కె న్యూస్ ప్రతినిధి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు జిల్లా లో గల ఆటో, రిక్షా కార్మికులకు నేడు, రేపు రెండు రోజులు (గురు, శుక్రవారాల్లో) (3) ప్రత్యేక వైద్య శిబిరాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటో, రిక్షా కార్మికులకు ప్రత్యేకంగా శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం, నయాబజార్ హైస్కూల్ గ్రౌండ్, స్థానిక ఆర్టీవో కార్యాలయం, గట్టయ్య సెంటర్ నందు వీటిని ఏర్పాటుచేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి అన్నారు.

ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారని, జిల్లాలో గల ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో హాజరై వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా ...

- మణుగూరు ఓసీలో ఆలోచింపజేసిన
- "రక్షణ సందేశం " సందేశాత్మక నాటిక ప్రదర్శన
- కళాకారుల ఆర్కెస్ట్రా సమిష్టి కృషి ప్రయోజనం సంతోషకరం
- నాటిక రచయిత దర్శకులు యస్ డి నా సర్ పాషా !




**సీకే న్యూస్ పినపాక నియోజకవర్గం డిసెంబర్ 11,**సింగరేణి 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం నాడు మణుగూరు ఓ సి క్షేత్ర కార్యాలయంలో మణుగూరు ఏరియా కళాకారులు హాస్యం సందేశం ప్రధాన ఇతివృత్తంగా ప్రదర్శించిన "రక్షణ సందేశం" రక్షణ సందేశాత్మక నాటిక రక్షణ తనిఖీ బృందం సభ్యులను, అధికారులను, కార్మిక సంఘాల నాయకులను, కార్మికులను ఎంతగానో అలరించింది. ఓసి-2 మాజీ ఈ పీ ఆపరేటర్ సామాజిక కార్యకర్త కార్మిక నాయకులు యస్ డి నా సర్ పాషా రచన దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటికలో సింగరేణి కళాకారులు ఎన్ సి హెచ్ పవన్ కుమార్, వి ఆదినారాయణ, జంగం రాజ్ కుమార్, కోడి రెక్కల శ్రీనివాస్, పి నరసయ్య, డి హరిలాల్, కే సందీప్ , ఎండి ఫెరోజ్ ప్రధాన పాత్రలో నటించగా కథానాయికగా పి కనక లక్ష్మీ లు తమ నటనతో పాత్రలకు ప్రాణం పోశారు, యస్ డేవిడ్ రాజ్ , డి ప్రవీణ్ లు వాయిద్య సహకారం అందించారు, బ్లాస్టింగ్ విభాగంలో పనిచేసే కథానాయకుడు రాజ్ కుమార్ పనిలో నిర్లక్ష్యం వహించి ప్రమాదంలో గాయపడి తలకు చిన్న గాయమై భ్రమలో యమలోకానికి చేరుకుంటాడు. అక్కడ జరిగే ఫాంటసీ డ్రామా లో యముడిగా పవన్ చిత్రగుప్తునిగా ఆదినారాయణ, యమకింకరుడిగా ఎండి ఫిరోజ్ ఎంతో సహజంగా నటించారు. సింగరేణి కీర్తి ప్రతిష్టల గురించి సామాజిక సేవల గురించి మణుగూరు ప్రజల గొప్పతనం గురించి యముడి ప్రశ్నలకు చిత్రగుప్తుని సమాధానాలకు ప్రేక్షకుల హర్షధ్వానాలు మిన్నంటాయి. అనంతరం తన తప్పు తెలుసుకుని భూలోకానికి చేరుకున్న కార్మికుడు తన అనుభవాన్ని తోటి కార్మికులకు చెప్పటం తను ఆత్మ విమర్శ చేసుకోవడం తోపాటు ఇంటి సీన్ లో కథ నాయకి నాయకునితోపాటు స్నేహితుడిగా నరసన్న కూడా చక్కని నటన ప్రదర్శించాడు. బ్లాస్టింగ్ విభాగంలో ఎస్ఓపి కార్యక్రమం , ప్రమాద సంఘటన లో కోడి రెక్కల శ్రీనివాస్, డి హరిలాల్ కే సందీప్, రాజ్ కుమార్ సమన్వయకర్త మునిగేలా పృథ్వీ రెస్క్యూ బృందం సహకారంతో బ్లాస్టింగ్ దృశ్యాన్ని స్టేజిపై చక్కగా ప్రదర్శించారు. హాస్పిటల్ సీన్ లో డాక్టర్ గా అతిథి సింగరేణి వైద్యులు పైళ్ల శేషగిరిరావు గారు నటించి మెప్పించారు. పవన్ రచన గానం పాటలు వందనము సింగరేణి జనని,ఎగిరింది రక్షణ జెండా,స్వాగత గీతం ,ఎండి యూసఫ్ రచనలో కోడి రెక్కల శ్రీనివాస్ పాడిన మనసా వాచా కర్మణా రక్షణ సందేశ గీతం ప్రేక్షకులను ఎంతగానో అలరించాయని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా ఈనాటిక రచయిత దర్శకులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ప్రదర్శనలో ప్రోత్సహించిన తనిఖీ బృందం కన్వీనర్ జిఎం (ఎస్ ఓ టు డైరెక్టర్ ఆపరేషన్స్ )ఎన్ వెంకటేశ్వరరావు గారికి, ఏరియా జిఎం దుర్గం రామచందర్ గారికి, ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ గారికి తనిఖీ బృందం సభ్యులకు ప్రదర్శనకు అన్ని విధాలుగా సహకరించిన ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు గారికి మణుగూరు ఓ సి అధికారులకు, సేఫ్టీ విభాగానికి ఏరియా అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులకు ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ గారికి కమ్యూనికేషన్ సెల్ విభాగానికి, ప్రదర్శనలో ఎంతగానో ఉత్సాహపరిచిన మణుగూరు ఓసి ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి వర్కర్లకు పాల్వంచకు చెందిన కాస్ట్యూమ్, మేకప్ గోవర్ధన్ కు కళాకారులకు, ఆర్కెస్ట్రా బృందానికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

# సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి

- మీడియాపై దాడికి నిరసనగా ఖమ్మంలో జర్నలిస్టుల ర్యాలీ సీపీకి ఫిర్యాదు
- సినీ నటుడు మోహన్ బాబుది ఉన్మాద చర్య
- టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం డిసెంబర్ 11:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వహించారు.

అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.

పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు. జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు. మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని , లేదంటే ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు , రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే
జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు.

ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు, అడపాల నాగేందర్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధర్, నర్సింహారావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, పానకాల రావు, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల డ్రైవర్లకు క్లీనర్లకు చట్టబద్ధ హక్కులు అమలు చేస్తాం

- కార్మిక శాఖ అధికారి నాగరాజు మధ్యవర్తిత్వంలో ప్రవేటు పాఠశాలలతో కుదిరిన ఒప్పందం
- ప్రవేట్ పాఠశాల డ్రైవర్లు క్లీనర్లు హర్షం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 11,**
మణుగూరు మండలంలో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు క్లీనర్లకు ఛట్టబద్ధమైన హక్కులను అమలు చేస్తామని మణుగూరు కార్మిక శాఖ అధికారి నాగరాజు గారు తెలిపారు. మణుగూరు కు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు కర్నే బాబురావు ఫిర్యాదు మేరకు ఆయన మంగళవారం హామీ ఇచ్చారు. ఈ మేరకు లేబర్ ఇనస్పెక్టర్ ఎన్. నాగరాజు బుధవారం శివలింగాపురంలోని కార్మిక శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరవింద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి తో కార్మిక శాఖ అధికారి నాగరాజు చొరవతో సామరస్య వాతావరణంలో చర్చలు జరిగాయి. ఒప్పందపు వివరాలు ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లకు క్లీనర్లకు సంవత్సరానికి రెండు జతల కాకి యూనిఫామ్, వారాంతపు సెలవు, నెలకు రెండు లీవులు, కార్మిక శాఖ నిబంధన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ జీవో అమలు చేస్తాం,పిఎఫ్ అమలు, 15 రోజుల గడువు లోపల అమలు చేస్తామని హామీ ఇచ్చారని బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపారు. తమ చట్టబద్ధ హక్కుల కోసం ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలపై ఒత్తిడి చేసి తమకు న్యాయం చేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావును ప్రైవేట్ స్కూల్స్ డ్రైవర్లు, క్లీనర్లు ధన్యవాదాలు తెలిపారు.

# మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11:** మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో పూజా కార్యక్రమం జరిగింది. కార్యాలయ ప్రారంభోత్సవానికి దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో కలిసి శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, ఇతర మాజీఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధులు తో



కలసి వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు.

# సమస్యలపై జీవీఎంసీ కమిషనర్ కి వినతి పత్రం అందజేస్తున్న విల్లూరి




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** కౌన్సిల్ లో ప్రజా సమస్యాల పై మెయిన్ రోడ్ టీడీర్,స్టేడియం కనీస రుసుము,త్రాగు నీరు పలు సమస్యాలపై గళమెత్తిన 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్ అలాగే జీవీఎంసీ నగర కమిషనర్ కి ఇందిరా ప్రియా దర్శిని స్టేడియం ని అభివృద్ధి చేయమని మలేరియా వర్కర్స్ కి హెల్త్ సదుపాయం కల్పించాలని వర్క్ ఇన్సపెక్టర్స్ కి కనీస జీతాలు పెంచాలని వినతి పత్రం అందచేయడం జరిగినది.

# జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు

- ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి
- జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది
- తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్

**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య జరుగుతున్న గొడవల గురించి కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. మోహన్ బాబుకు మానసిక స్థితి సరిగా లేనట్లు ఉందని అతని వెంటనే ఎర్రగడ్డలోని మానసిక రోగుల కేంద్రానికి పంపించాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లుగా బౌన్సర్లను పెట్టి ఒక భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి సహించ బోరని అన్నారు. జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా దాడి చేయడంమంచి పద్ధతి కాదని అయన ఎద్దేవా చేశారు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి.

కలెక్టర్ కు ఏఐటియుసి వినతి



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అధ్వర్యంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికుల నుంచి ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందని ఆరోపించారు. అతి తక్కువ వేతనంతో పనిచేసే కార్మికులు ఎవరైనా ఉంటే వారు ముధ్యాహ్న భోజన కార్మికులేనని వినతి పత్రంలో పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కనీస వేతనం క్రింద రూ. 26వేలు చెల్లించడంతోపాటు పెండింగ్లో ఉన్న మెనూ ఛార్జీలను, కౌడిగుడ్ల బిల్లులు, అల్పాహార విల్లులు, గౌరవ నేతనాన్ని విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏడు నెలలుగా వేతనం పెండింగ్లో పెట్టారని వారు కలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరాడు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని కోదాడు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాది లక్ష్మి నారాయణ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, ఇజ్జగాని వెంకటమ్మ, ఒక్కంపూడి వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి. ఆరోమణి, సీత, పార్వతమ్మ, వెంకట్రామ్మ, కిరోమణి, భారతి, వరలక్ష్మి, రంగమ్మ, కనకమ్మ, తిరపతమ్మ తదితరులు ఉన్నారు. వినతి పత్రానికి ముందు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.

# విజయపథంలో దూసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం

- రాష్ట్రానికి రెండు కళ్ళుగా రేవంత్.. భట్టి విక్రమార్కులు
- నాడు వైఎస్.. డీఎస్
- నేడు రేవంత్.. భట్టి

**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం విజయ పథాన దూసుకెళ్తోంది.

రేవంత్, భట్టి రాష్ట్రానికి రెండు కళ్ళుగా వ్యవహరిస్తూ.. పాలనపై తిరుగులేని ఆదిపత్యాన్ని కొనసాగించడం చూస్తుంటే దివంగత నేత, నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. నాటి పిసిసి అధ్యక్షుడు దివంగత నేత, డీఎస్ ల జోడీ కళ్ళ ముందు కనిపిస్తోంది.

రాష్ట్ర సంపదలోని ప్రతి పైసా పేదవాని ఇంటికి చేరాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మన నియోజకవర్గంలో కూడా ప్రతి ఇంటికి చేరేలా మన శాసన సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ కృషి చేస్తున్నారు. తెగువతో నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను నాటి హోంమంత్రి చిదంబరంతో చేయించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది ఏళ్ల అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది అని తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్ అన్నారు.



## ప్రచురణార్థం ఈ నెల 12న ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ బహిరంగ విచారణ .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉమ్మడి జిల్లా పరిధిలో ఖమ్మంలో నిర్వహించు బహిరంగ విచారణలో ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొని వినతులు సమర్పించాలి




**ఖమ్మం, డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి :**ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ ఈనెల 12న (గురువారం) ఖమ్మం జిల్లాకు విచ్చేసి షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 12న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విచారణ కమీషన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)లోని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై వారి వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని తల్లాడ తహశీల్దార్ కు వినతి..



**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** హైదరాబాదులో మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్ బాబు దురుసుగా ప్రవర్తించి దాడి చేశాడని, తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని బుధవారం తల్లాడ జర్నలిస్టులు తహశీల్దారు వనజకు వినతిపత్రం అందించారు. మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ఆమెకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన మీడియారంగంపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. ఒక సామాన్య మోహన్ బాబును ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మీడియాకే ఉందని, అటువంటి రంగంపైనే దురుసుగా ప్రవర్తించి దాడి చేయటం బాధాకరమన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి అందించారు. స్పందించిన తహశీల్దార్ ఈ వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులుఎండి ముస్తఫా, దాసరి శ్రీనివాసరావు, చలపతి గౌడ్, గొడ్ల బాబురావు, పున్నం శ్రీనివాసరావు, వేమా విజయ్, షేక్. మెహరాజ్, నారపోగు ప్రసాద్, ఇజ్రాయేలు, బొనాసి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన మండల స్థాయి %జవీ జబజూ 2024



**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

స్థానిక డాన్ బాస్కో స్కూల్ నందు చివరి రోజు గ్రామ స్థాయి మరియు మండల స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మొదటి మరియు రెండవ ప్రైజులు ప్రధానం చేశారు ... అనంతరం ఎంపిడిఓ యం చంద్రమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతుల ప్రదానోత్సవం చేశారు ... వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం ఆనందం కల్గిస్తాయి అని, శారీకంగానూ దృఢంగా ఉండుటకు ద్రోహదం చేస్తాయి అని ఇదే రీతిగా కష్టపడి ఉత్తమ నైపుణ్యం ప్రదర్శిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ %ఱ% అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి మీ తల్లి దండ్రులకు మరియు మీ గురువులకు మంచి పేరు సంపాదించాలని ఆకాక్షించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను అభినందించారు

ఈ కార్యక్రమంలో యంపివో కే శ్రీదేవి, పిఈ టి లు , ఏపివో కోటయ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి.







- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం.
- పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహించాలి.
- డిసెంబర్ 14న డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవము.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ , తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి పొంగులేటి. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవం కార్యక్రమం, సంక్షేమ హాస్టల్స్ తనికి , తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను,అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించు కున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

పంచాయతీల లో, మున్సిపాలిటీల లో,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరా లు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు.

జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రొజుల లో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని అన్నారు.

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి సర్వేయర్ రొజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు.

గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీ లో 40% డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు.

డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.

పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం తదితర అంశాలపై స్టాఫ్ కు అవగాహన కల్పించాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, గ్రూప్ 1 %ఱ% గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15,16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓ ఎం ఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు.

గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు.

ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాలలో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని, పరీక్ష సమయాలు , గేటు ఏ సమయంలో మూసి వేస్తాం వాటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక యాప్ సర్వే త్వరితగా తిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల వసతి గృహాలలో 14న నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను మరియు తల్లిదండ్రులను ఆహ్వానించాలని, కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల మరియు వసతి గృహాల ఆవరణలో మునగా, చింత, ఉసిరి, తులసి మరియు వెలగా మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, సిపిఓ సంజీవరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా రెసిడెన్షియల్ కళాశాలలో ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోనే శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట



ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజలమనోభావాలను దెబ్బతీస్తూ ఆలయం మీద దాడి చేయడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలు వెంటాడి వాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే చాలా రోజులపాటు నిమ్మకు నీరెత్తరట్టుగా ప్రభుత్వం వ్యవహరించింది. ఇక్కడ ప్రాంత ప్రజల మనోభావాలను పట్టించుకునే ప్రయత్నం చేయలేదు. ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు చేసి పూజలు నిర్వహించి అపవిత్రమైన జాగాలో పవిత్రతను సంతరించుకునే ప్రయత్నం చేశారు.దాన్ని కూడా నిలవరించే ప్రయత్నం చేశారు. దానికి కూడా ప్రభుత్వం దిగి రాకపోతే ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీ మీద అకారణంగా దుర్మార్గంగా పోలీసులు రక్తాన్ని కళ్ళ చూశారు. అనేక మందిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టారు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఈ ఆలయాన్ని మళ్లీ పునః ప్రతిష్ట చేస్తామని చెప్పారు. ఈ గుడి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లోకి వస్తుంది, నేను ఇక్కడ ఎంపీగా ఉన్నాను. ఈ ప్రాంత ప్రజలు ఎవరు విశ్వాసాలకు తగ్గట్టుగా వారు బ్యానర్లు పెట్టుకున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు ఆదేశాలిచ్చి మున్సిపల్ అధికారుల చేత బ్యానర్లు చింపేసినట్టుగా తెలుస్తుంది. పిచ్చి వేషాలు వేసి ఇలాంటి చిల్లర పనులు చేస్తే ప్రజాక్షేత్రంలో మంచి జరగదు.

ప్రజల విశ్వాసాలతో చెలగాటమాడుతున్నారు, ఇది చెల్లదుగాక చెల్లదు. అధికారం ఉందని, పోలీసులు ఉన్నారని ఇలాంటి వెకిలి ప్రయత్నాలు చేస్తే గతంలో ఇలాంటి పనులు చేసిన వారికి ఏ గుణపాఠం అయితే,మిగిలిందో.అహంకారపూరితంగా ప్రజలకు మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని.హెచ్చరిస్తున్నాను.ఇంత సెన్సిటివ్ ఏరియాలో రెండు రోజుల క్రితమే ఇంటెలిజెన్స్ వ్యవస్థ మోహరించి కంటికి రెప్పలా చూసుకోవాలి కానీ ఇంత సెక్యూరిటీ మధ్యలో కూడా కళ్ళముందే బ్యానర్లు చింపారంటే మీ ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుంది. తక్షణమే బాధ్యులైన వారి మీద కేసులు పెట్టి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు ప్రారంభం..




**పెబ్బేరు డిసెంబర్11 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం సీఎం కప్ మండల మండల స్థాయి క్రీడలను మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి,ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతి, యువకులలో క్రీడాలలో నైపుణ్యం కలిగిన వారినీ గుర్తించి వారికి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రోత్సహించి క్రీడలలో ప్రతిభను కనబరిచే విధంగా రెండు రోజులు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన యువతీ యువకులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు పంపేందుకు కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకులలో క్రీడలలో నైపుణ్యం కలిగిన వారిని గుర్తించడం సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్,మండల విద్యాధికారి జయరాములు, కౌన్సిలర్లు ఎల్లస్వామి,పార్వతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగరాయి రాజేష్,నాయకులు యుగంధర్ రెడ్డి,ఎద్దుల సాయినాథ్, వనం మల్లేష్ గుడిసె రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మహా చండీ యాగం లో పాల్గొన డాక్టర్ మట్టా..



**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
(బుధవారం)-తల్లాడ మండలం-నారాయణపురం గ్రామంలో మహా చండీ యాగము కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ..అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మండల కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయుకులు, యూత్ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..

## మహా చండీయాగంలో పాల్గొన్న సండ్ర....



**తల్లాడ డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని జరుగుతున్న చండీయాగంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు
చండీ యాగానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య ని గ్రామస్తులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలవతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు....
ఈ కార్యక్రమంలో వీరమోహన్ రెడ్డి, దుర్గదేవర వెంకట లాల్, కేతినేని చలపతిరావు, జివిఆర్,దాసురావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దిరిశాల ప్రమీలరాణి, తదితరులున్నారు


## అదుపుతప్పి కారు బోల్తా..ఇద్దరికీ గాయాలు



**పెబ్బేరు డిసెంబర్11 (సి కే న్యూస్)**పెబ్బేరు మండలంలోని జాతీయ రహదారిపై రంగాపురం గ్రామంలో బస్టాండ్ సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ఆరుగురు ప్రయాణిస్తుండగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కడప జిల్లా దువ్వూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి (80) వారి కోడలు చంద్రకళావతికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను కుటుంబీకులు కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పెబ్బేరు మండలం రంగాపురం బస్టాండ్ వద్ద చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇట్టి విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి
- మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ నియోజకవర్గ పూడూర్ వాస్తవ్యులు నల్లబప్పాని నరసింహారెడ్డి శ్రీమతి వనజ ల పుత్రుడు సౌమిత్ రెడ్డి మణిదీపిక ల వివాహం ఎస్.ఎన్.ఆర్ పుష్ప కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడ వాస్తవ్యులు బొక్క ప్రభాకర్ రెడ్డి బామ్మర్ది జైపాల్ రెడ్డి నిమిష ల వివాహం ఘట్కేసర్ లోని ఎస్.ఎల్ ఎన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకలకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు మేడ్చల్ నియోజవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రత్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, టీం రేవంతన్న నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎదులాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు సామల అమర్, గోపో మా రెడ్డి, బొక్క సత్తి రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, డబిల్ పూర్ శ్రీరామ్ రెడ్డి, వీరుమల్ల, భాగ్యరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువజన విభాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు


# అతి తక్కువ ధరలకే ఆపరేషన్లు.

**కొత్తగూడెం పట్టణంలో ఆమె వైద్య సేవలు అమోఘం.**
**జిల్లా వాసుల ప్రశంసలు పొందుతున్న డాక్టర్ బిందు పల్లవి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో డాక్టర్ బిందు పల్లవి ఎంబిబిఎస్ స్త్రీ మరియు సంతాన సౌఫల్య వైద్య నిపుణులు కొత్తగూడెం మొర్రేడు బ్రిడ్జి వద్ద కోటక్ జి బ్యాంక్ పక్కన ఎంజి రోడ్ నందు గల డాక్టర్ బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా పేద మహిళలకు నార్మల్ డెలివరీలు చేస్తూ ఆపరేషన్లు 17 వేల రూపాయలు మాత్రమే ఫీజు తీసుకుంటూ వైద్య సేవలను తక్కువ ఖర్చుకు అందిస్తూ పలువురు జిల్లా వాసుల మన్ననలు పొందుతున్న సామాన్య పేద ప్రజల ప్రశంసలను పొందుతున్న బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 17 వేల రూపాయలు మాత్రమే అన్ని ఆపరేషన్లు అనే వాల్పోస్టర్ని కొన్ని నెలల క్రితం కొత్తగూడెం ప్రస్తుత శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు చేతుల మీదుగా కొత్తగూడెం కార్యాలయంలో ఆవిష్కరించగా ఆనాటి నుండి నేటి వరకు అదే ఫీజు తో వైద్య సేవలు అందిస్తూ ముందుకు దూసుకుపోతున్న బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ విషయమై డాక్టర్ బిందు పల్లవి మాట్లాడుతూ ఈ రోజుల్లో సామాన్య పేదలు ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లాలంటే అధిక మొత్తంలో ఫీజులు ఉంటాయని కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందాలంటే వేల రూపాయల ఖర్చు అవుతాయని భయంతో పోవాలని విజయలక్ష్మి ఫౌండేషన్ మరియు బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో సేవా భావంతో మానవతా దృక్పథంతో ఈ వైద్య సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## వ్యక్తి ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగించిన పి.యమ్.పాలెం పోలీసులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ )**

**డిసెంబర్ 11 :** పి.యమ్.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల వలన ఒక వ్యక్తి ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించలేదు అని వచ్చిన పిర్యాదు మేరకు పి.యమ్.పాలెం పోలీస్ వారు అతను కోసం విస్తృతంగా గాలించగా, ఈ రోజు సదరు వ్యక్తి ని వారి కుటంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పి.యమ్.పాలెం పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## వృద్ధురాలికి ఆశ్రయం కల్పించిన విశాఖ నగర పోలీసులు

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 11 :** త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్ .కే .బీచ్ సమీపంలో ఒక వృద్ధురాలు నిస్సహాయ స్థితిలో ఉండటం గమనించి అక్కడ పోలీస్ వారు స్పందించి, ఆమె వద్దకు వెళ్లి ఆహారం అందించి, అనంతరం ఆమెను వృద్ధశయానికి అప్పగించడమైనది. పోలీసులు స్పందించిన తీరుకు, ఆమె పట్ల చూపిన శ్రద్ధకు డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ త్రీ టౌన్ పోలీసులను అభినందించారు.




## పేదలపై టీటీడీ ప్రతాపం సిగ్గుచేటు- సిపిఐ

**బ్రాహ్మణ పట్టులో పేదల ఇండ్లపై దౌర్జన్యం సరికాదు పి మురళి**

**తిరుపతి తిరుచానూరు సి కె న్యూస్** తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణ పట్టు పంచాయతీలో గత 25 సంవత్సరాల కాలంగా 4 పేద కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న వారిపై ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది అని నిత్యం ప్రచారం చేసే టిటిడి అధికారులు ఉదయం 4 గంటల నుండి రెండు జెసిబి లు పెట్టి దౌర్జన్యంగా ఇండ్లను కూల్చివేయడం చాలా దుర్మార్గమైన చర్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు
గత 25 సంవత్సరాల కాలంగా అక్కడ ఇళ్లను నిర్మించుకొని రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకొని ఆ ఇండ్లకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా విద్యుత్ మీటర్లు తీసుకుని పంచాయతీ ఆమోదంతో అప్పుడు వాళ్ళు చేసి ఇంటి పనులు కలిగి అక్కడే ఓటర్ కార్డులు కలిగి ఆ అడ్రస్ లోనే ఆధార్ కార్డు రేషన్ కార్డులు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలపై టీటీడీ అధికారులు దౌర్జన్యం చేయడం న్యాయమా అని ఆయన అన్నారు
గత 25 సంవత్సరాలుగా అక్కడే కాపురం ఉంటే 25 సంవత్సరాల తర్వాత ఇది టీటీడీ భూమి అని గుర్తుకు వచ్చిందా అని అధికారులను ఆయన ప్రశ్నించారు అధికారుల నిర్లక్ష్యం ఒకవేళ అది టీటీడీ భూమి అయినా చట్ట ప్రకారం పోవలసినటువంటి టీటీడీ అధికారులు రౌడీల మాదిరిగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాదిరిగా ఇలా దౌర్జన్యాలకు దిగడం సరైనది కాదు అని ఆయన అన్నారు
అక్కడే నివాసముంటున్న వారితో చర్చలు జరిపి పంచాయతీ అధికారులతోనూ మండల రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపి అవసరమైతే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు ఏర్పాటు చేసి కొంత సమయం కేటాయించి దానికి ఆర్థిక భరోసాను కల్పించి ఇల్లు కట్టుకోవడానికి సమయం ఇచ్చి ఆ తర్వాత ఆ భూమిని టీటీడీ స్వాధీనం చేసుకోవడానికి సానుకూలమైన వాతావరణం ఉన్నప్పటికీ అలా కాకుండా పేదలపై ప్రతాపం చూపులను ఏంటి అని ఆయన అన్నారు
దీనికి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అలాగే నష్టపోయిన పేద కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో వారికి అందగా సిపిఐ పార్టీ ఉంటుందని వారికి న్యాయం జరిగేదాకా వారి పక్షాన పోరాటం సాగిస్తుంది అని ఆయన హెచ్చరించారు

## ఒరియంటేషన్ కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**డిసెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి :**హైదరాబాద్- జూబ్లీహిల్స్ -మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి , పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వగా కలిశారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**
పాల్వంచ లోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద చంద్రుగొండ మండలం, తుంగారం గ్రామనివాసి బాల్య మిత్రుడు ఆళ్ళ శ్రీనివాస్- ఉషారాణి దంపతుల కుమారుడు ప్రకాష్ వెడ్స్ రజని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, కాంగ్రెస్ నాయకులు బొబ్బాల వెంకటయాదవ్, గుగగులోత్ ఈర్యా, ఆళ్ళ వెంకటేశ్వర్లు, బానోత్ రాముడు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఆళ్ళ శ్రీను మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచండి...

- **ఉపాధ్యాయులకు ఆర్జెడి సూచన ....**

**శ్రీకాళహస్తి, సీ కే న్యూస్** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు అన్ని ప్రయత్నాలు చేయాలని విద్యాశాఖ కడప ఆర్జేడీ శామ్యూల్ సూచించారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. ప్రమాణాలు పెంచాలని, విలువలతో కూడిన విద్యను బోధించాలని తెలిపారు. క్రమశిక్షణలో రాజీ ఉండకూడదని, మెరుగైన విద్యను అందించాలని తెలిపారు. పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారిని అడిగి తెలుసుకున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు సురేష్ ను అభినందించారు...